
# అక్కాచెల్లెలు

నిలువుటద్దం ముందు నిలబడి చేతికి బ్రేస్‌లెట్ కట్టుకుంటూంది లావణ్య. 'నాన్న ఎవర్నో తీసుకొస్తానన్నారు. ఇంకా రాలేరేమిటో' అనుకుంటూ సాలోచనగా ముఖం చూసుకుంటూంది.

ఆయన రానేవచ్చారు క్రిందనుండి హడావుడిగా పిలుస్తున్నారు.

'లావణ్యా! అమ్మాయ్!'

'వస్తున్నా! నాన్నా! ఒక్క నిముషం' ముంగురులు కొద్దిగా రేపుకుని చకచకా మెట్లు దిగింది.




'ఇతనేనమ్మా శ్యామసుందర్. నే చెప్పాను చూడు. ఇన్నాళ్లు ముందుగది ఖాళీ చేయించావు కదూ. మా పెద్దమ్మాయి లావణ్య. బి. ఏ. పాసైంది.' అంటూ పరిచయం చేశారు.

'నమస్తే' అంటుండగా చేతులు జోడించాడు.

'ఏమోయ్! మా నాన్నా నేనూ ఎంత క్లోజ్‌గా వుండేవాళ్ళమని! అతని పోలికలు నీలోనూ వున్నాయి సుమా!'

కాఫీ త్రాగుతూ అడిగారు: 'కళ్యాణి ఏదీ?'

'నాన్నా! ఇవ్వాళ గులాబీలు' ఛెంగున దూకుతూ వచ్చింది కళ్యాణి...దోసిలినిండా గులాబీలు. కొత్తమనిషిని చూసి బెరుకుగా ఆగింది.

'మా చిన్నమ్మాయి కళ్యాణి. నేనలా స్నానానికి పోతాను. మీరు మాట్లాడుతుండండి' ఆయన దొడ్లోకి వెళ్ళారు.

'నాన్న చెప్పారు. ఉదయం మీగురించి' అంది కళ్యాణి.

కె. మాధురి

'ఆ! మీరేంచదివారు?' కుతూహలంగా అడిగాడు.

'నేనాట్టే చదువుకోలేదు. స్కూలు ఫైనల్ పాసయ్యాను.

'తరువాత?'

'జీవితంమీద దృష్టి మళ్ళించాను.'

ఇద్దర్నీ చూశాడు. ఒకరు లావణ్య. ఒకరు కళ్యాణి.

అందంగా హుందాగా ఆ అమ్మాయిలిద్దరూ—గగనవీధిలో మెరిసే తారల్లా—ఒకే చెట్టుకి పూసిన రెండు అందమైన గులాబీల్లా. నిండుగా గంభీరంగా లావణ్య. అమాయకంగా చలాకీగా కళ్యాణి. ఏమిటో దివ్యానుభూతి.

'నా రూమ్ చూపిస్తే'—అంటూ లేచాడు.

'కళ్యాణి! మనం పైకిపోదాం పద!'

'చాలా మర్యాదగా కన్పిస్తున్నాడు' అంది కళ్యాణి.

'అమాయకుడు' అంది లావణ్య.

రెండు నెలలు గడచిపోయాయి.

'ఎన్ని పూజలు చేసుకుని అన్ని వరాల్ని పొందాడో శ్యామసుందర్. అందమూ, ఆకర్షణా అతని సొత్తు.' అనుకుంది లావణ్య.

రాగతినమూ, తను కోరుకున్న దేదో తనకే కావాలనే పట్టుదలా ఆమెలో వున్నాయి. 'అతన్ని కనుక్కుని నాన్నతో చెప్పేస్తాను' అనుకుంది నిట్టూరుస్తూ.

అర్ధరాత్రి ఉరుములూ, మెరుపులూ, వాన, హోరుమంటూ గాలి. అప్పటివరకూ ఏదో వ్రాస్తూ కూర్చున్న కళ్యాణి లేచి కిటికీతలుపు తెరిచి నిలబడింది. చలికి ఒక్కసారి ఒళ్ళు జలదరించింది.

ఏ సుందర స్వప్నాల్లో విహరిస్తోందో లావణ్య ఆదమరచి నిద్రపోతోంది.

శ్యామసుందర్ ఎంత మంచివాడో ఎన్ని వసంతాలో ఇలాంటి ధీరుడికోసం కలలు కంటూ గడిపింది: ఇన్నాళ్ళకి సాక్షాత్కరించాడు. నాన్న తనమాట కాదనరు. అయినా చెప్పట మెలా? ఆలోచిస్తూనే వచ్చి పక్కమీద వాలింది.

ట్రాము నిండా జనం క్రిక్కిరిసి ఉన్నారు లైట్లు ఫైలైపోయాయి. ఇంతలో ఒక పొడుగాటి ఆయన ఒక పొట్టి యువతీమణితో

'మీకు స్ట్రాప్ అందించమంటారా—' అని అడిగాడు.

'థ్యాంక్స్, నేదివరకే స్ట్రాప్ అందుకున్నాను' అన్నది ఆమె.

అతను "హమ్మయ్య! అయితే కాస్త నా 'నెక్టై' వదుల్తారా" అన్నాడు ఎంతో ఆశగా.





ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఎజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

తరువాత కొన్నాళ్ళకి.

'అతనితో ఏమిటా వెకవెకలు. రిజర్వ్‌డుగా వుండటం తెలీదూ.' లావణ్య విరుచుకుపడింది.

కల్యాణి హృదయం తెలియని బాధలో కలిగిపోయింది.

'శ్యామసుందర్! నిన్నొకమాట అడుగుతాను. నన్నపార్థం చేసుకోవు గదా!' అంది లావణ్య.

'నన్ను పెళ్ళి చేసుకోవటానికి నీకేమైనా అభ్యంతరముందా? నీభార్య అనిపించుకునే అదృష్టం కావాలంటే నా కున్న అర్హతలు చాల్తాయా?' అని అడిగింది.

'లావణ్యా! ఆమె గడ్డాన్ని మునివేళ్ళతో పైకెత్తాడు.

'ఇదే నా సమాధానం. నా కెందుకంత విలువనిస్తున్నావ్. నే నెంత అదృష్టవంతుణ్ని' అన్నాడు.

ఆ రాత్రి చందమామని చూస్తూ కిటికీలో నే కూర్చుంది. ఏం గుడింత హాయినిస్తాడనుకోలేదు. మల్లెలవాసన ఇంత మధురంగా వుంటుందనుకోలేదు. పరిసరాలన్నీ తన ఆనందం కోసమే సృష్టించబడ్డాయా అన్నంత హాయిని గొల్పాయి.

'శ్యామసుందర్! ఏం చేస్తున్నావ్?

[illegible]

'ఏం కావాలి నీకు' అన్నాడు.

'ఒక్కమాట అడుగుతాను నిన్ను. సూటిగా జవాబియ్య'

'అలాగే' అన్నాడు.

'నాన్న ఎంతమందినో చూపించారు. మరెందర్ని గురించో చెప్పారు. వారెవరిలోనూ నే కోరుకున్న మనసు నాకు లభించలేదు. సుందర్! నువ్వు వచ్చినంతదగ్గరగా ఎవరూ రాలేక పోయారు. నా మనసు నీకిచ్చాను. దయతో స్వీకరిస్తావా!'

ఏదో విచిత్రానుభూతి కలిగిందతనికి. ఆశ్చర్యంతో ఆమెని రెప్ప వాల్చకుండా చూశాడు.

'ఏమంటున్నావ్! కల్యాణీ!'

'ఆలోచించి చెప్పు సుందర్! నీ జవాబు నాకు నిరాశని కల్గిస్తే నేనేమైపోతానో కూడా వూహించు'

లావణ్యా? కళ్యాణా?

మాటయిచ్చిన లావణ్యను మోసగించనూ లేడు.

మనో మెత్తని మనసును గాయపరచనూ లేడు.

లావణ్య తనని ఆశగా చూసింది.

కళ్యాణికళ్ళు తన హృదయపు లోతుల్ని వెతుకుతున్నాయి.

లావణ్యా, కళ్యాణీ ఇద్దరూ ఒకటే తనకి.

ఆరాత్రంతా ద్వంద్వభావాల సంఘర్షణలో నలిగిపోయాడు.

అమర్నాడు ఉదయం శ్యామసుందర్ గది ఖాళీగా కన్పించింది.

టేబుల్ మీద రెండు గులాబీల మధ్య పొందుపరచిన తెల్లని కాగితం వాళ్ళ గుండెల్ని మండించింది.

"మీరిద్దరూ నాకొక్కటే. మీరిద్దరిలో ఒకర్ని చేసుకుంటే మరొకరిలో కలిగే శోభని కళ్ళారా చూడలేను. మీలో రగులుకునే ఈర్ష్యాగ్నిని సహించటం నాఅభిమతం కాదు. అందుకే నన్ను మరచిపొండి. మన ఎడబాటు సుఖాంతంగానే వుండాలి. విడిపోయినా మనం ఆజన్మాంతం ఒకరి సుఖం ఒకరు కాంక్షించే వారిగానే వుండాలి. మీకు నన్ను ఎన్నటికీ చూడలేని ఏసుదూరతీరాలకో పయనమౌతున్నాను.

కళ్యాణీ! కన్నీళ్ళు తుడుచుకోవూ. లావణ్యా క్షమించవూ!

—శ్యామసుందర్"

కన్నీళ్ళు వాళ్ళని గ్రుడ్డిగా చేశాయి.

'కలలాగావచ్చి ఆశల్ని రేపిపోయాడు' అనుకుంది కళ్యాణి.

'మోసగాడు. వంచనలోకూడా యింత దారుణం వుంటుందనుకోలేదు' అంది లావణ్య ఏడుస్తూ.

ఆ అక్కచెల్లెళ్ల మనసులో ఏవిధమైన భావాలు చెలరేగుతున్నాయో ఎవరికి తెలుసు? ★